కార్యకర్త కుటుంబానికి అండగా బీఆర్ఎస్

మోహన్‌రెడ్డి కుటుంబీకులకు చెక్కు అందజేస్తున్న మాజీఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి

దేవరకద్ర రూరల్(చిన్న చింతకుంట), జూన్ 14: కార్యకర్తలకు బీఆర్ఎస్ పార్టీ ఎల్లవేళలా అండగా ఉంటుందని మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి అన్నారు. చిన్న చింతకుంట మండలం ఫర్దీపూర్ గ్రామానికి చెందిన బీఆర్ఎస్ కార్యకర్త మోహన్‌రెడ్డి పంట నీటికోసం చెరువులో మోటరును దించుతుండగా ప్రమాదవశాత్తు విద్యుదాఘాతంతో మృతిచెందాడు. అతనికి బీఆర్ఎస్ పార్టీ సభ్యత్వం ఉండటంతో పార్టీ నుంచి రూ.2లక్షల బీమా వచ్చింది. ఈ సందర్భంగా శుక్రవారం మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి బాధితుడి ఇంటికి వెళ్లి రూ.2లక్షల చెక్కును కుటుంబ సభ్యులకు అందజేశారు. బీఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుందని, ధైర్యంగా ఉండాలని భరోసా ఇచ్చారు. అనంతరం అదే గ్రామానికి చెందిన బీరప్ప మృతి చెందిన విషయం తెలియడంతో వారి ఇంటికి వెళ్లి పార్థివదేహానికి పూలమాల వేసి, నివాళులర్పించా రు. కుటుంబ సభ్యులను పరామర్శించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షు డు కోట రాము, మండల, గ్రామ నాయకు లు పాల్గొన్నారు.

ధరణి దరఖాస్తులు పెండింగ్‌లో ఉండొద్దు

- వీసీలో సీసీఎల్ఏ కమిషనర్ నవీన్ మిట్టల్

మాట్లాడుతున్న కలెక్టర్ రవినాయక్

పాలమూరు, జూన్ 14 : ధరణి దరఖాస్తులు పెండింగ్‌లో లేకుండా వెంటనే పరిష్కరించాలని సీసీఎల్ఏ కమిషనర్ నవీన్‌మిట్టల్ అధికారులను ఆదేశించారు. పెండింగ్ ధరణి దరఖాస్తుల పరిష్కారానికి తీసుకోవాల్సిన చర్యలపై కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు, తాసీల్దార్లతో శుక్రవారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మాట్లాడారు. లోక్‌సభ ఎన్నికల షెడ్యూల్‌కు ముందే లక్షా 30వేల పెండింగ్ దరఖాస్తులు పరిష్కరించడం జరిగిందని, మిగిలినవి పరిష్కరించేందుకు ప్రత్యేక కార్యాచరణ చేపట్టాలని సూచించారు. దరఖాస్తులను క్షేత్రస్థాయి విచారణ చేపట్టిన తర్వాతే పరిష్కరించాలన్నారు. సీఎం ఆదేశాల మేరకు భూ సంబంధిత సమస్యలను ప్రాధాన్యం క్రమంలో సత్వర పరిష్కారం అయ్యేలా చూడాలని పేర్కొన్నారు. అనంతరం మహబూబ్‌నగర్ కలెక్టర్ రవినాయక్ మాట్లాడుతూ.. జిల్లాలో పెండింగ్‌లో ఉన్న భూ సమస్యలను వెంటనే పరిష్కరించేందుకు చర్యలు చేపడుతామని చెప్పారు. ప్రతి మండలంలో ప్రత్యేక సెంటర్ ఏర్పాటు చేసి దరఖాస్తుదారులకు వారి వివరాలు చెప్పాలన్నారు. వీడియో కాన్ఫరెన్స్‌లో ఆర్డీవో నవీన్, తాసీల్దార్లు పాల్గొన్నారు.

క్రీడలకు ప్రభుత్వం ప్రాధాన్యం

- ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి

మహబూబ్‌నగర్ అర్బన్, జూన్ 14 : క్రీడలకు ప్రభుత్వం అధిక ప్రాధాన్యం ఇస్తున్నదని మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. జిల్లా కేంద్రంలోని ఇండోర్ స్టేడియంలో యూనిక్స్ సన్‌రైస్ ఆధ్వర్యంలో జూలై 3 నుంచి 6వ తేదీ వరకు నిర్వహించనున్న 10వ రాష్ట్ర స్థాయి జూనియర్ బ్యాడ్మింటన్ చాంపియన్‌షిప్ పోటీలకు సంబంధించిన కరపత్రాలను ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఆవిష్కరించి మాట్లాడారు. మహబూబ్‌నగర్ జిల్లాను క్రీడల్లో ఉన్నత స్థానంలో నిలపాలని, క్రీడాకారులకు అన్ని సదుపాయాలు కల్పిస్తామన్నారు. టోర్నమెంట్‌లో క్రీడాకారులు పాల్గొనాలని కోరారు. కార్యక్రమంలో నిర్వాహకులు శ్యామ్‌సుందర్, రవికుమార్, రాజశేఖర్, రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

మాతృమరణాలు సంభవించొద్దు

- డీఎంహెచ్‌వో సౌభాగ్యలక్ష్మి

నారాయణపేట, జూన్ 14 : మాతృమరణాలు సంభవించకుండా వైద్యాధికారులు, సిబ్బంది తగిన జాగ్రత్తలు తీసుకోవాలని డీఎంహెచ్‌వో సౌభాగ్యలక్ష్మి ఆదేశించారు. శుక్రవారం పట్టణంలోని డీఎంహెచ్‌వో కార్యాలయంలో మాతృమరణాలపై జిల్లా స్థాయి ఉపకమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాతృమరణాలు సంభవించిన కేసులకు సంబంధించిన రికార్డులు, రిపోర్టులను పరిశీలించారు. వారికి అందించిన చికిత్స వివరాలు, ఆరోగ్య సమస్యలపై వైద్యాధికారులు, సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. భవిష్యత్తులో మాతృ మరణాలు సంభవించకుండా చూడాలన్నారు. సమావేశంలో పీవో ఎంహెచ్ఎన్ శైలజ, పీవో టీబీ లెప్రసీ సాయిరాం, ఎంపీహెచ్ఈవో గోవిందరాజు, ఊట్కూర్, మద్దూర్ వైద్యాధికారులు, సూపర్‌వైజర్లు, ఏఎన్ ఎంలు, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రతి ఒక్కరూ పరిశుభ్రతను పాటించాలి

- మున్సిపాలిటీ చైర్మన్ సత్తూర్ బస్వరాజ్‌గౌడ్

డ్రైడే- డ్రై డేపై అవగాహన కల్పిస్తున్న మున్సిపల్ చైర్మన్ సత్తూర్ బస్వరాజ్‌గౌడ్

భూత్పూర్, జూన్14: ప్రతి ఒక్కరూ పరిశుభ్రతను పాటించాలని మున్సిపల్ చైర్మన్ సత్తూర్ బస్వరాజ్‌గౌడ్ కోరారు. శుక్రవారం 10వ వార్డులో డ్రైడే-డ్రై డే కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రాథమిక ఆరోగ్యకేంద్రం సిబ్బంది, మున్సిపల్ సిబ్బంది వార్డుల్లో ఇంటింటికీ వెళ్లి పాత డబ్బాలు, కుండలు, టైర్లను పరిశీలించారు. ముళ్లకంపను, మోరీలు, సీసీ రోడ్లను సైతం పరిశీలించారు. పాతటైర్లలో నీళ్లు నిలిచేలా ఉంటే దోమల బెడద పెరుగుతుందని అవగాహన కల్పించారు.

కార్యక్రమంలో కౌన్సిలర్ శ్రీనివాస్‌రెడ్డి, వార్డు అధికారి సై దమ్మ, మాజీ ఎంపీపీ చంద్రశేఖర్‌గౌడ్, మాజీ సర్పంచ్ సత్తూర్ నారాయణగౌడ్, వైద్యబృందం లలితమ్మ, ప్రమోద్‌కుమార్, ఆర్పీలు, ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

WANTED
★SIFEL MINERALS PVT. LTD.
Vacancies at Thirumalaiahpally (V), Bhoothpur, Telangana. 1.Industrial Electrician for Minor Factory Repairs, 2. Accountant for GST Billing, Sales Record maintenance and reporting. Ph: 9118126666.
NT-333883

ప్రకటన
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

To Book your Classified
4 lines Advt
Rs. 200/-
Only (B/W)
Additional Line
50/- Only
For Advertisement Enquiry
Please Contact...
9182777641
9182777654
9182777794

ధరణి దరఖాస్తులు పరిష్కరించాలి

- నారాయణపేట కలెక్టర్ శ్రీహర్ష

వీసీలో పాల్గొన్న కలెక్టర్ శ్రీహర్ష, అదనపు కలెక్టర్ అశోక్‌కుమార్, అధికారులు

నారాయణపేట, జూన్ 14 : జిల్లా లో అదనపు కలెక్టర్, ఆర్డీవో, తాసీల్దా ర్ల స్థాయిలో పెండింగ్‌లో ఉన్న ధరణి దరఖాస్తులను వచ్చే గురువారం నా టికి పరిష్కరిస్తామని కలెక్టర్ శ్రీహర్ష తెలిపారు. పెండింగ్‌లో ఉన్న ధరణి దరఖాస్తుల పరిష్కారానికి తీసుకోవాల్సిన చర్యలపై సీసీఎల్ఏ కమిషనర్ నవీన్ మిట్టల్ నిర్వహించిన వీసీలో క లెక్టర్ పాల్గొని మాట్లాడారు. జిల్లాలో 2,940 దరఖాస్తులు పెండింగ్‌లో ఉన్నాయని, వాటిలో 1,023 కలెక్టరే ట్ స్థాయిలో, 316 ఆర్డీవో స్థాయిలో, 1,601 తాసీల్దార్ స్థాయిలో ఉన్నట్లు చెప్పారు. నారాయణపేట, మక్తల్, మరికల్, మద్దూర్ మండలాల్లో అధికంగా పెండింగ్‌లో ఉన్నాయని, ఆ యా మండలాలకు అవసరమైన అదనపు సిబ్బందిని కేటాయించి దరఖాస్తులు వేగవంతంగా పరిష్కారమయ్యే లా చూస్తామన్నారు. వీసీలో అదనపు కలెక్టర్ అశోక్‌కుమార్, ఏవో నర్సింగరావు, వివిధ మండలాల తాసీల్దార్లు పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి కృషి

- ఎమ్మెల్యే మధుసూదన్‌రెడ్డి

కొమిరెడ్డిపల్లిలో నోట్ బుక్స్ పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే జీఎంఆర్

మూసాపేట/భూత్పూర్, జూన్ 14: ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి కృషి చేస్తానని దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్‌రెడ్డి అన్నారు. మూసాపేట మండలం కొమిరెడ్డిపల్లి ప్రభుత్వ పాఠశాలలో అక్షరాభ్యాస కార్యక్రమాన్ని శుక్రవారం ఆయన ప్రారంభించారు. అనంతరం స్థానిక నాయకులతో కలిసి విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు, దుస్తులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు ప్రభుత్వం ఉచిత భోజనంతో పాటు, దుస్తులు, పాఠ్యపుస్తకాలు అందజేస్తున్నదన్నా రు. విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. నియోజకవర్గంలోని ప్రభుత్వ బడుల బలోపేతానికి త నవంతు కృషిచేస్తానని అన్నారు. కార్యక్రమంలో ఎంఈవో రాజేశ్వర్‌రెడ్డి, ఎంపీవో సరోజ, అడ్డాకుల ఎంపీపీ నాగార్జునరెడ్డి, మాజీ ఎంపీపీ బగ్గి కృష్ణయ్య, కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షుడు శెట్టి శేఖర్, మాజీ సర్పంచ్ సాయిరెడ్డి, ఎంపీటీసీ సంతోష ఆయా గ్రామాల నాయకులు, కార్యకర్తలు, ఆ పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

అభివృద్ధికి సహకరించాలి

భూత్పూర్, జూన్ 14: భూత్పూర్ మున్సిపాలిటీ అభివృద్ధికి అందరూ సహకరించాలని ఎమ్మెల్యే మ ధుసూదన్‌రెడ్డి కోరారు. శుక్రవారం మున్సిపాలిటీ బడ్జెట్ 2024-25 సమావేశాన్ని చైర్మన్ సత్తూర్ బస్వరాజ్‌గౌడ్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సమస్యలు చాలాఎక్కువగా ఉన్నాయని, ఆ దాయవనరులు తక్కువగా ఉన్నందున సమస్యలను పరిష్కరించడంలో అధికారులు ఇబ్బందులను ఎదుర్కొంటున్నారన్నారు. మున్సిపల్ శాఖ మంత్రి సీఎం రేవంత్‌రెడ్డి వద్దనే ఉందని, ఇక్కడి సమస్యలను సీఎం దృష్టికి తీసుకువెళ్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. 2024-25 సంవత్సరానికి రూ.9కోట్ల, 60లక్షల బడ్జెట్‌కు ఆమోదం తెలిపి, తీర్మానం చేశారు. మున్సిపాలిటీపరిధిలో గతంలో మంజూరైన పనులు ఆగి ఉంటే ప్రారంభించుకోవచ్చని చెప్పారు. సిద్ధాయపల్లి డబుల్ బెడ్ రూం ఇండ్ల వద్ద తాగునీటి సమస్య, విద్యుత్ సమస్య తీవ్రంగా ఉన్నట్లు తన దృష్టికి వచ్చిందని, అన్ని సమస్యలపై అధికారులతో మాట్లాడుతానన్నారు. కార్యక్రమంలో కమిషనర్ సురేందర్‌రెడ్డి, ఫోర్ల్‌లీడర్ శ్రీనివాస్‌రెడ్డి, మేనేజర్ అశోక్‌రెడ్డి, కౌన్సిలర్లు బాలకోటి, గడ్డం నాగమ్మ, కృష్ణవేణి, రామకృష్ణ, వసంత, సూర్యకళ, కోఆప్షన్ సభ్యులు మల్లమ్మ, అజీజ్, అమ్రీన్, జాకీర్, అధికారులు పాల్గొన్నారు.

అట్రాసిటి కేసు నమోదు

బాలానగర్, జూన్ 14 : మండలంలోని మోతీగణపూర్ గ్రామానికి చెందిన పురుషోత్తంరెడ్డిపై అట్రాసిటి కేసు నమోదు చేసినట్లు ఎస్సై తిరుపాజీ తెలిపారు. గ్రామ శివారులోని పురుషోత్తంరెడ్డి తండ్రి గంగిరెడ్డికి, ఆయన పెదనాన్నకు గల వ్యవసాయ పొలం వ్యవహారంలో వివాదం తలెత్తింది. ఈ క్రమంలో రెవెన్యూ రికార్డుల ప్రకారం సదరు పొలాన్ని ఖరీదు చేసిన వ్యక్తు లు పొలం చుట్టూ కంచె వేస్తుండగా, పురుషోత్తంరెడ్డి అడ్డుపడి అభ్యంతరం చెప్పారు. ఈ ఘటనలో కంచె వేస్తున్న వ్యక్తులను కులం పేరుతో దూషించాడని ఎస్సై తెలిపారు. ఈ మేరకు పురుషోత్తంరెడ్డితోపాటు కంచె వేస్తున్న వ్యక్తులపై కూడా కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

మహిళ అదృశ్యం : కేసు నమోదు

జడ్చర్ల టౌన్, జూన్ 14 : మున్సిపాలిటీ పరిధిలోని అశోక్‌నగర్‌కాలనీలో ఉంటున్న వడ్డె అపర్ణ అదృశ్యమైనట్లు అందిన ఫిర్యాదుమేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై చంద్రమోహన్ తెలిపారు. అశోక్‌నగర్‌కు చెందిన సంతోష్‌రెడ్డి ఈనెల 13న ఇంట్లో తనభార్య అపర్ణను ఉంచి మహబూబ్‌నగర్ వెళ్లాడు. తిరిగివచ్చి చూడగా కనిపించలేదు. ఆమె కోసం గాలించినా ఆచూకీ లేకపోవడంతో శుక్రవారం పోలీసులకు ఫిర్యాదు చేశాడు.

కుటుంబానికి ఆర్థికసాయం

పాలమూరు, జూన్ 14 : పాలమూరు విశ్వవిద్యాలయంలోని పీజీ కళాశాలలో జూనియర్ అసిస్టెంట్‌గా పనిచేస్తున్న సత్యనారాయణ అనారోగ్యంతో మృతిచెందాడు. విషయం తెలుసుకున్న పీజీ బోధన, బోధనేతర సిబ్బంది సత్యనారాయణ సతీమణి నందినికి శుక్రవారం రూ.42,100ల నగదును ప్రిన్సిపాల్ చంద్రకిరణ్, ప్రొఫెసర్ జైపాల్‌రెడ్డి, నూర్జహాన్, జానకిరాములు చేతుల మీదుగా అందజేశారు. కార్యక్రమంలో పీయూ పీఆర్‌వో రవికుమార్, శ్రీధర్‌రెడ్డి, పర్వతాలు, గాలెన్న, రామరాజు, కిరణ్, రాము, రమాదేవి ఉన్నారు.

మూడు గేదెలు మృతి

- తొడులో విషం కలిపిన దుండగులు

మక్తల్, జూన్ 14 : పొలం వద్ద ఉన్న గేదెలకు గుర్తు తెలియని దుండగులు తొడులో విషం కలుపడంతో మూడు గేదెలు మృతిచెందాయి. ఇందుకు సంబంధించి బాధితుడి కథన ప్రకారం.. మండలంలోని భూత్పూర్‌కు చెందిన చెన్నయ్యగౌడ్ పొలం వద్ద గేదెలను పెంచుతూ పాలవ్యాపారం చేస్తున్నాడు. గురువారం అర్ధరాత్రి గుర్తు తెలియని వ్యక్తులు గేదెలకుపెట్టే తొడులో విషం కలుపడంతో తిని మృతిచెందాయి. చనిపోయిన వాటి విలువ రూ.3లక్షల వరకు ఉంటుందని చెన్నయ్యగౌడ్ తెలిపాడు. కారకులను గుర్తించి శిక్షించాలని శుక్రవారం పోలీసులకు ఫిర్యాదు చేశారు.

సంజూనాయక్‌కు సంత్ సేవాలాల్ అవార్డు

బాలానగర్, జూన్ 14: మండలంలోని ఊటుకుంటతండాకు చెందిన కాట్రావత్ సంజూనాయక్ సంత్‌సేవాలాల్ జాతీయ అవార్డుకు ఎంపికైనట్లు బహుజన సాహిత్య అకాడమీ జాతీయ అధ్యక్షుడు రాధాకృష్ణ శుక్రవారం ప్రకటనలో పేర్కొన్నారు. సంజూనాయక్ బహుజన సాహిత్య అకాడమీ చేపడుతున్న ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ సాహిత్యాన్ని ముందుకు తీసుకువెళ్తున్న క్రమంలో చేసిన కృషిని అభినందిస్తూ అవార్డుకు ఎంపిక చేసినట్లు తెలిపారు.

రక్తదానంపై అవగాహన

జడ్చర్ల టౌన్, జూన్ 14 : అంతర్జాతీయ రక్తదాన దినోత్సవం సందర్భంగా ఉమెన్ డెవలప్‌మెంట్ సొసైటీ ఆధ్వర్యంలో శుక్రవారం జడ్చర్లలో రక్తదానంపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు వక్తలు మాట్లాడారు. రక్తదానం ప్రాముఖ్యతను వివరిస్తూ ప్రతిఒక్కరూ రక్తదానం చేయాలని కోరారు. అనంతరం 40సార్లు రక్తదానం చేసిన రక్తదాత అమరవాది ప్రభును ఘనంగా సత్కరించారు.

సమన్వయంతో పనిచేయాలి

- నారాయణపేట ఎమ్మెల్యే పర్ణికారెడ్డి

పాఠశాలను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే పర్ణికారెడ్డి

దామరగిద్ద, జూన్ 14 : అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేస్తేనే ప్రజలకు మేలు కలుగుతుందని నారాయణపేట ఎమ్మెల్యే పర్ణికారెడ్డి అన్నారు. ఎంపీపీ బక్క నర్సప్ప ఆధ్వర్యంలో మండల సర్వసభ్య సమావేశానికి ఆమె ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. గ్రామ పంచాయతీ కార్యదర్శులు విధులకు సక్రమంగా వెళ్లి గ్రామాలు పరిశుభ్రంగా ఉండేలా చూడాలని సూచించారు. ప్రత్యేకాధికారులు వర్షాకాలం నేపథ్యంలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా తగిన చర్యలు తీసుకోవాలన్నారు. ఉచిత విద్యుత్ రాని వారు అధికారులకు దరఖాస్తు చేసుకుంటే సమస్య పరిష్కరిస్తారని తెలిపారు. సీపీఎం నాయకుడు జ్యోషి దామరగిద్ద మండలానికి చెందిన గురుకుల పాఠశాలను గదుల కొరత కారణంగా నారాయణపేటలో నిర్వహిస్తున్నారని, దామరగిద్దలోనే పాఠశాల నిర్వహించేలా చూడాలని వినతిపత్రం అందజేశారు. అంతకుముందు జీపీఎస్ నూతన భవనాన్ని ప్రారంభించి విద్యార్థినులతో మాట్లాడారు. అలాగే రూ.2కోట్లతో కేజీబీవీ నూతన భవన నిర్మాణానికి భూమిపూజ చేశారు. కార్యక్రమంలో ఎంపీడీవో శ్రీధర్, సర్పంచులు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

ఎల్‌వోసీ అందజేత

నారాయణపేట టౌన్, జూన్ 14 : పట్టణంలోని బాహర్‌పేట్‌కు చెందిన నఫీసాబేగం కిడ్నీ వ్యాధితో బాధపడుతున్నది. ఆపరేషన్ కోసం ప్రభుత్వం రూ.2.5 లక్షలు మంజూరు చేసింది. శుక్రవారం పట్టణంలోని సీవీఆర్ బంగ్లాలో ఎమ్మెల్యే పర్ణికారెడ్డి బాధితురాలికి ఎల్‌వోసీ ఆర్డర్ కాపీని ఆమె కుటుంబ సభ్యులకు అందజేశారు. ఎమ్మెల్యేకు బాధితురాలి కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణాధ్యక్షుడు సలీం, నాయకులు నవాజ్‌మూసా, సతీష్‌గౌడ్, మాజీ కౌన్సిలర్ మారుతి తదితరులు పాల్గొన్నారు.

మక్తల్ ఎమ్మెల్యేపై కేసు నమోదు చేయాలి

- బెదిరింపులతోనే బీజేపీ కార్యకర్త ఆత్మహత్య
- బీజేపీ సీనియర్ నాయకుడు నాగురావు నామాజీ

మాట్లాడుతున్న నాగూరావు నామోజీ

మరికల్, జూన్ 14: నర్వ మండల కేంద్రంలోని మున్నూరు శేఖర్‌రెడ్డి ఆత్మహత్యకు కారణమైన మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి, నర్వ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చెన్నయ్యసాగర్, నర్వ ఎస్సై కుర్మయ్యపై హత్య కేసును నమోదు చేయాలని బీజేపీ సీనియర్ నాయకుడు నాగురావు నామాజీ, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు లక్ష్మీకాంత్‌రెడ్డి డిమాండ్ చేశా రు. శుక్రవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మట్లాడుతూ నర్వకు చెందిన మున్నూరు శేఖర్‌రెడ్డి మక్తల్ ఎమ్మెల్యేను ప్రశ్నిస్తే పోలీస్ కేసు పెట్టాలని ఎమ్మెల్యే ఆదేశించగా, ఆ పార్టీ నర్వ మండలాధ్యక్షుడు చెన్నయ్యసా గర్ కేసు పెట్టాడన్నారు. కేసు పెట్టినందుకు ఎన్‌కౌంటర్ చేస్తానని నర్వ ఎస్సై బెదిరించడంతో మనస్తాపానికి గురై ఆత్మహత్య చేసుకున్నట్లు తెలిపారు. శేఖర్‌రెడ్డి ఆత్మహత్య ప్రభుత్వ హత్యని వారు పేర్కొన్నారు. హత్యకు కారకులైన వారిపై కేసు నమోదు చేయాలని నారాయణపేట ఇన్‌చార్జి డీఎస్పీ మహేశ్‌కు ఫిర్యాదు చేశారు. నియోజకవర్గంలో ఎమ్మెల్యే, ఆయన అనుచరులు నీచరాజకీయలకు పాల్పడుతూ దాడులు చేస్తున్నారని, ప్రజలు తగిన బుద్ధి చెబుతారన్నారు. అలాగే ఊట్కూర్ మండలంలోని చిన్నపొర్లకు చెందిన సంజీవ్ పోలీసులకు ఫోన్‌చేసి తనకు ప్రాణహాని ఉందని చెప్పినా ఎస్సై నిర్లక్ష్యంగా వ్యవహరించడంతో సంజీవ్‌ను దాయాదులు కట్టెలతో కొట్టి హత్య చేశారని, ఊట్కూర్ ఎస్సైపై కూడా కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. సమావేశంలో బీజేపీ నాయకులు నర్సన్‌గౌడ్, తిరుపతిరెడ్డి, వేణుగోపాల్, రాజేశ్, వెంకటేశ్, రమేశ్, చెన్నయ్య, వైడీగుప్తా, చెన్నయ్య, మల్లేశ్, ఆనంద్, మహేశ్ తదితరులు పాల్గొన్నారు.

పాఠశాలల్లో సామూహిక అక్షరాభ్యాసం

జడ్చర్ల టౌన్/ఊట్కూర్, జూన్14: ఊట్కూర్ మండలంలోని మల్లేపల్లి యూపీఎస్, స్థానిక ఎంపీ సీపీఎస్‌లో శుక్రవారం చిన్నారులకు సామూహిక అక్షరాభ్యాసం నిర్వహించారు. ఈ సందర్భంగా హెచ్ఎంలు సునంద, నర్సింగప్ప మాట్లాడుతూ విద్యాబోధనతో ప్రైవేట్‌కు ధీటుగా విద్యార్థులను ఉన్నతంగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా కృషి చేస్తున్నట్లు తెలిపారు. అనంతరం సరస్వతీ మాతకు పూజలు చేశారు.

జడ్చర్ల మండలంలో..

బడిబాట కార్యక్రమంలో భాగంగా శుక్రవారం జడ్చర్ల మండలంలోని పలు ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలల్లో సామూహిక అక్షరాభ్యాసం కార్యక్రమాన్ని నిర్వహించారు. పోలేపల్లి ప్రాథమిక పాఠశాలలో ఎంఈవో మంజులాదేవి చిన్నారులతో అక్షరాభ్యాసం చేయించారు. గంగాపూర్, నెక్కొండ ప్రాథమిక పాఠశాలల్లో స్కూల్‌కాంప్లెక్స్ హెచ్ ఎం అనంతప్ప అక్షరాభ్యాసం చేయించారు. కార్యక్రమంలో హెచ్ఎంలు నిర్మలాదేవి, శివకుమార్, సంతోషి, కృష్ణవేణి, అమూల్య తదితరులు ఉన్నారు.

రామయ్యబౌళి పాఠశాలలో ..

పాలమూరు, జూన్ 14 : జిల్లా కేంద్రంలోని రామయ్యబౌళి ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో ఏఎంవో శ్రీనివాస్, సీఎంవో బాలుయాదవ్, మండల విద్యాశాఖ అధికారి జయశ్రీ, ఎస్‌డబ్ల్యూవో పాండు పాల్గొని సామూహిక అక్షరాభ్యాసం, సరస్వతీపూజలు చేశారు. విద్యార్థులతో ఓనమాలు దిద్దించారు. కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ నాగమణి, హెచ్ఎం విజయ, ఉపాధ్యాయులు శిరీష, అర్చన పాల్గొన్నారు.

రుద్రారంలో..

నవాబ్‌పేట, జూన్ 14 : మండలంలోని రుద్రారం ప్రాథమిక పాఠశాలతోపాటు వివిధ గ్రామాల పాఠశాలల్లో శుక్రవారం సామూహిక అక్షరాభ్యాస కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో హెచ్ఎం శాంత, నాయకులు మధుసూదన్‌రెడ్డి, వెంకటేశ్వర్‌రెడ్డి, రవి, సీఆర్పీ పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలల్లోనే మెరుగైన విద్య

మిడ్జిల్, జూన్ 14: ప్రభుత్వ పాఠశాలల్లోనే మెరుగైన విద్య అందుతుందని ఎంపీటీసీ గౌస్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో బడిబాట కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో హెచ్ఎం సరస్వతి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

రక్తదానం మరొకరికి ప్రాణదానం

- మహబూబ్‌నగర్ కలెక్టర్ రవినాయక్

రక్తదానం చేసిన వారితో కలెక్టర్ రవినాయక్

మహబూబ్‌నగర్, జూన్14: ప్రాణపాయస్థితిలో ఉన్నవారికి రక్తదానం చేయడం వల్లన ప్రాణదానం చేసిన వారమవుతామని మహబూబ్‌నగర్ కలెక్టర్ రవినాయక్ అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని 23వార్డులోని కమ్యూనిటి హాల్‌లో ప్రపంచ రక్తదాతల దినోత్సవం సందర్భంగా జిల్లా ప్రభుత్వ జనరల్ దవాఖాన ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన రక్తశిబిరాన్ని కలెక్టర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాలు, ఇతర ప్రాణాపాయ సమయంలో రక్తం ఎంతో అవసరమవుతుందని, అటువంటి వారికి రక్తదానం చేయడం వల్ల ఎంతో మేలు చేసిన వారమవుతామన్నారు. అనంతరం 45మంది రక్తదానం చేయగా, ప్రభుత్వ జనరల్ దవాఖానలో 23 మంది వైద్యులు, వైద్యసిబ్బంది, ప్రజలు రక్తదానం చేశారు. రక్తదానం చేసినవారికి సూపరింటెండెంట్ జీవన్‌తో కలిసి ప్రశంసాపత్రాలను అందజేశారు. కార్యక్రమంలో డీఎంహెచ్‌వో కృష్ణ, పాథాలజీ విభాగాధిపతి నావల్ కిశోర్, బ్లడ్ బ్యాంక్ మెడికల్‌ఆఫీసర్, ఆర్ఎంవో శిరీష, డిప్యూటీ డీఎంహెచ్‌వో భాస్కర్, వైద్యకళాశాల ఎస్పీఎం కిరణ్‌ప్రకాశ్, క్యాంప్ కోఆర్డినేటర్ మధుసూదన్‌రెడ్డి, టెక్నీషియన్ పాల్గొన్నారు.

చైర్మన్‌గా ముదిరాజ్‌లను నియమించాలి

ధన్వాడ, జూన్ 14 : రాష్ట్రంలో చేపల సహకార సంఘంలో పెద్దసంఖ్యలో ముదిరాజ్‌లు ఉన్నారని, రాష్ట్ర ఫిషరీష్ కార్పొరేషన్ చైర్మన్‌గా ముదిరాజ్‌లను నియమించాలని నారాయణపేట మత్స్య సహకార సంఘం ఉపాధ్యక్షుడు నీరిటి నర్సింహులు నాయుడు, బీఆర్ఎస్ నాయకుడు సందబాలనర్సింహులు డిమాండ్ చేశారు. శుక్రవారం మండలకేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ.. రాష్ట్రంలో దాదాపు 5వేల మత్స్య సహకార సంఘాలు ఉండగా, బెస్ట కార్మికులవి కేవలం 700 సహకార సంఘాలు మాత్రమే ఉన్నాయని, మిగిలిన 4,300 సంఘాలు ముదిరాజ్‌లకు చెందినవన్నారు. సమావేశంలో బాలస్వామి, చంద్రయ్య, బాలయ్య, లక్ష్మయ్య, భాస్కర్, తదితరులు పాల్గొన్నారు.

ఉచిత సిలిండర్లు పంపిణీ చేయాలి

ధన్వాడ, జూన్ 14 : పేద మహిళల సంక్షేమం కోసం కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఉజ్వల్ పథకంలో ఉచిత సిలిండర్లను ఇవ్వాలని ధన్వాడ ఎంపీటీసీ కంచె మాధవి కోరారు. శుక్రవారం ఆమె మండల కేంద్రంలో విలేకరులతో మాట్లాడారు. ఉజ్వల్ యోజనలో మ